ప్రజాశక్తి
సోమవారం 10 నవంబర్ 2025 5 విజయనగరం

నేడు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్

ప్రజాశక్తి-కంటోన్మెంట్

కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం గ్రీవెన్స్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక-పిజిఆర్ఎస్) నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజలు సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయవచ్చని చెప్పారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్‌కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోను చెక్ చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు. అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదుల సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చని తెలిపారు. Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో అర్జీదారులు అర్జీలను నమోదు చేసుకోవచ్చని చెప్పారు.

వ్యవసాయ కార్పొరేటీకరణపై ఐక్య ఉద్యమం

- ఒక్క ప్రాజెక్టూ పూర్తిచేయని ప్రభుత్వం
- ఎపి రైతుసంఘం జిల్లా మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య
- ఎస్.కోటలో భారీ ర్యాలీ, బహిరంగ సభ

సభలో మాట్లాడుతున్న ఎపి రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

ప్రజాశక్తి-శృంగవరపుకోట

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలను తీసుకొచ్చి, వ్యవసాయ కార్పొరేటీకరణకు కుట్ర పన్నుతోందని, ఈ పన్నాగాన్ని ఐక్య ఉద్యమాలతో తిప్పికొట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య.. రైతులకు పిలుపునిచ్చారు. శృంగవరపుకోట పట్టణంలో ఎపి రైతు సంఘం జిల్లా 9వ మహాసభను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి దేవి కూడలి వరకు మహిళల కోలాటాలు, డప్పు వాయిద్యాల నడుమ రైతులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపం వద్ద ఏర్పాటుచేసిన రైతు సంఘం జెండాను కృష్ణయ్య ఆవిష్కరించారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రాంగణంలో ముందుగా రైతు అమరులకు, సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం రైతుసంఘం జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి గోపాలం అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో కృష్ణయ్య మాట్లాడారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాల వల్ల దేశంలో వ్యవసాయం గిట్టుబాటు కాక పదివేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రైతుల వద్ద ఉండే కొద్దిపాటి భూములను కార్పొరేట్లకు అప్పగించే కుట్రలో భాగంగానే అమెరికా నుంచి మొక్కజొన్న, బియ్యం, పత్తి, తదితర దిగుమతులు చేసుకునేందుకు అంగీకరించారని ధ్వజమెత్తారు. మన రైతులు పండించే పత్తికి క్వింటా రూ.8,100కు కొంటామని ప్రభుత్వం ప్రకటించి రూ 6,200కు కొంటున్నారని, ఇప్పుడు అమెరికా నుంచి క్వింటా 4 వేలకు దిగుమతి చేసుకుంటే, దేశవ్యాప్తంగా మూడు కోట్ల ఎకరాల్లో పత్తి పండిస్తున్న రైతులు ఏం కావాలని ఆయన ప్రశ్నించారు. పండించిన పంట గిట్టుబాటు కాక రైతు దిగాలుగా ఉంటే, పార్లమెంటులో వైసిపి, టిడిపి ఎంపీలు కార్పొరేట్ చట్టాలకు అనుకూలంగా ఓటు వేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు 90 శాతం మందికి వ్యవసాయంతో పనిలేదని చెబుతూనే రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంజినీర్లను, అధికారులను నాయకులు ప్రాజెక్టుల వద్దకు వెళ్లనీయడం లేదన్నారు. కోఆపరేటివ్ సొసైటీలను నిర్వీర్యం చేసేందుకే సొసైటీలోని 49 శాతం వరకు షేర్లు కార్పొరేట్లు కొనుక్కోవచ్చని చట్టం తెచ్చారని ఆందోళన వ్యక్తంచేశారు. వీటిపై ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

ఎపి రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో చిన్న, సన్న కారు రైతులే అధికమని, మన వ్యవసాయం కూడా పెట్టుబడులతో కూడుకున్న వ్యవహారమని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు సబ్సిడీల ద్వారా కొంతమేర రైతులను ఆదుకునేవని చెప్పారు. ప్రభుత్వ విధానాల వల్ల పెట్టుబడి పెరగడం, సరైన మద్దతుధర లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి తరుణంలో చిన్న, సన్న కారు రైతులను వ్యవసాయానికి దూరం చేసే పన్నాగం పన్నుతూ, కార్పొరేట్లు చొరబడేందుకు ప్రభుత్వాలు సహకరిస్తున్నాయని దుయ్యబట్టారు. రానున్న రోజుల్లో మన భూములు కార్పొరేట్ల కబంధ హస్తాల్లోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందని, రైతులంతా ఐక్యంగా పోరాడితేనే భూములను కాపాడుకోవచ్చునని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుద్ధరాజు రాంబాబు మాట్లాడుతూ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టగా, సభ్యులు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం మన్యం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణమూర్తి, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కె.అప్పారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తమ్మినేని సూర్యనారాయణ, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మి, మద్దిల రమణ, నాయకులు గేదెల శ్రీను, మంచిన రమణ, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ చేపడుతున్న నాయకులు, రైతులు

సింగిరెడ్డి గోపాలం

బుద్ధరాజు రాంబాబు

జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా గోపాలం, రాంబాబు

రైతుసంఘం జిల్లా నూతన కార్యవర్గం 27 మందితో ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా సింగిరెడ్డి గోపాలం, కార్యదర్శిగా బుద్ధరాజు రాంబాబు, ఉపాధ్యక్షులుగా చల్లా జగన్, ఎల్.ఆది నారాయణమూర్తి, సహాయ కార్యదర్శులుగా తమటాపు పైడినాయుడు, సిరికి శ్రీరామ్మూర్తి, కోశాధికారిగా గొంప కృష్ణమూర్తి ఎన్నికయ్యారు.

మహాసభ తీర్మానాలు

మహాసభలో పలు తీర్మానాలు ప్రవేశపెట్టగా, సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. వాటిలో కొన్ని..

- సమగ్ర భూ సర్వే చేసి సర్వేలో వస్తున్న లోపాలను సరిదిద్ది రైతుకు శాశ్వత భూహక్కులు కల్పించాలి. రెవెన్యూ రికార్డుల్లో రైతుల భూ హక్కు సమస్యలు సరిదిద్దడానికి రెవెన్యూ సిబ్బంది అవినీతిని అరికట్టాలి.
- గ్రీన్‌ఫీల్డ్ హైవేకి ఇరువైపులా సర్వీసు రోడ్డు వేయాలి. భూములు కోల్పోయిన రైతులకు న్యాయపరమైన పరిహారం ఇవ్వాలి.
- విశాఖ డెయిరీ తగ్గించిన పాల ధర పెంచాలి.
- జిల్లాలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, తోటపల్లి కాలువలు, గజపతినగరం బ్రాంచ్ కాలువ, తారకరామ, గుర్లగెడ్డ తదితర సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయాలి.
- మారిక గిరిజనుల భూముల్లో అదాని హైడ్రోపవర్ ప్రాజెక్టు రద్దుచేయాలి.
- జిల్లాలో వ్యవసాయ అనుబంధ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు పెట్టాలి.
- జిందాల్ పరిశ్రమ కోసం సేకరించిన భూమిని తిరిగి రైతులకు అప్పగించాలి. భీమసింగి చక్కెర పరిశ్రమను ఆధునీకరించాలి.
- ధాన్యం కొనుగోలులో మిల్లర్ల దోపిడీని అరికట్టాలి.
- అన్ని పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి.
- 2013 భూ సేకరణ చట్ట ప్రకారం సేకరిస్తున్న భూములన్నిటికీ నాలుగు రెట్లు పరిహారం చెల్లించాలి.
- కౌలురైతుల గుర్తింపు కార్డులకు భూ యజమాని ఆమోదం నిబంధనను తొలగించాలి. గ్రామసభల ద్వారా ప్రభుత్వ పథకాలు, సహాయాలు అందించాలి.

మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర కార్యదర్శి రవికుమార్, నాయకులు

మందులపై జిఎస్‌టి రద్దు చేయాలి

- 17న ముంబయిలో, 18న ఢిల్లీలో మహాధర్నాలు
- విజయవంతం చేయాలని ఎపి మెడికల్ రిప్స్ యూనియన్ పిలుపు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

దేశంలో మందులపై జిఎస్‌టి రద్దు చేయాలని, మెడికల్ రిప్‌లకు నిర్దిష్ట పని విధానం ప్రకటించాలని, లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఎపి మెడికల్ రీప్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యు.ఎస్ రవికుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సూర్యభగవాన్, సుధీర్ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపై ఈ నెల 17న ముంబయిలో, 18న ఢిల్లీలో జరిగే చారిత్రకమైన మహాధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఎన్‌పిఆర్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహాధర్నా వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో మందులపై జిఎస్‌టి వేయడం వల్ల ప్రజలకు భారంగా మారిందన్నారు. సుదీర్ఘ పోరాటం ఫలితంగా ఇటీవల 5 శాతం వరకు ప్రభుత్వం తగ్గించిందని, పూర్తిగా మందులపై జిఎస్‌టి ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సేల్స్ ప్రమోట్ చట్టాన్ని పునరుద్ధరించాలని, వైద్య రంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మెడికల్ రిప్‌లు పాల్గొన్నారు.

12న నిరసన ర్యాలీ

మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12న ప్రజా ఉద్యమం పేరుతో భారీ నిరసన ర్యాలీ చేపడుతున్నట్లు మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తెలిపారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సంఘాల మద్దతుతో భారీ ర్యాలీని నిర్వహించి, తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పిస్తామన్నారు. ర్యాలీనీ వైసిపి నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, వైసిపి నగర అధ్యక్షులు ఆశపు వేణు, మండల అధ్యక్షులు కెల్ల త్రినాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘంరెడ్డి బంగారు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సందేశాత్మకంగా నాటిక పోటీలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

గురజాడ పబ్లిక్ స్కూల్లో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి బాలల ఆహ్వాన నాటిక పోటీలు చైతన్యవంతంగా, సందేశాత్మకంగా సాగాయి. ఎపి గ్రంథాలయ సంఘం జిల్లా అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ సారథ్యంలో కుసుమంచి ఫౌండేషన్, అంజనీ ఫౌండేషన్, వనితా వాకర్స్ క్లబ్ (ఫోర్ట్), గురజాడ విద్యా సంస్థలు, గేట్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. గేట్ ట్రస్ట్ చైర్‌పర్సన్ గురాన రాధిక అయ్యలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంజనీ, కుసుమంచి ఫౌండేషన్ల వ్యవస్థాపకులు పువ్వల శ్రీనివాస్ రావు, కుసుమంచి సుబ్బారావు, ఎటికె వెలుగు ఓల్డ్ ఏజ్ హోం ప్రతినిధి మొహమ్మద్ అహమ్మద్ బాబు, జనవిజ్ఞాన వేదిక జాతీయ నాయకులు డాక్టర్ ఎం.వి.ఆర్ కృష్ణాజీ, డిమ్స్ కంప్యూటర్ వ్యవస్థాపకులు డిమ్స్ రాజు, వ్యాపారవేత్తలు డి.వి.సత్యనారాయణ, గ్రంధి రాజశేఖర్ పాల్గొన్నారు.

ఫెన్సింగ్ జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగరంలోని విజ్జీ స్టేడియంలో ఫెన్సింగ్ జిల్లా జట్ల ఎంపిక పోటీలను ఆదివారం నిర్వహించారు. ఉమ్మడి విజయనగరం జిల్లా ఫెన్సింగ్ క్రీడాకారులకు సైబర్ , ఇప్పి, ఫాయిల్ విభాగాల్లో నిర్వహించిన పోటీలను డిఎస్‌డిఒ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. రాజమండ్రిలో ఈ నెల 11న జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారు. ఎంపిక పోటీలకు ఎన్ఐఎస్ కోచ్ అప్పలరాజు బాలరాజు, అనిల్ కుమార్ రిఫరీలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో పిఇటి సౌదామిని, అసోసియేషన్ సభ్యులు రబ్బి బాలరాజు, శాంతారావు పాల్గొన్నారు.

104 ఉద్యోగులకు కనీస వేతనాలివ్వాలి

ప్రజాశక్తి-కంటోన్మెంట్

104 వాహన ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వాలని, అరబిందో నుంచి బకాయిలు ఇప్పించాలని 104 ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి డి.జగన్ మోహన్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం స్థానిక ఎన్‌పిఆర్ భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భవ్య హెల్త్ కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమాన్ని ఏమాత్రమూ పట్టించుకోకుండా తీవ్ర ఒత్తిడి పెడుతోందన్నారు. నిబంధనలను ఏ మాత్రమూ పాటించటం లేదన్నారు. ఇప్పటివరకు నియామక పత్రాలు కానీ, పే స్లిప్పులు ఉద్యోగులకు అందచేయలేదన్నారు. పూర్తి స్థాయిలో ఉద్యోగ నియామకాలు చేపట్టి, బఫర్ సిబ్బందిని ఆర్‌ఎఫ్‌పి నిబంధనల ప్రకారం నియమించి, ఉద్యోగులపై అదనపు భారం తగ్గించాలని కోరారు. 104 లో ఫార్మాసిస్ట్‌ని నియమించాలని, అప్పటివరకు డిఇఒలకు డ్రగ్స్ నిర్వహణ బాధ్యతలు తప్పించాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎ.రామరాజు, నాయకులు రవికిశోర్ రాజు, ఆర్.ఎస్.నాయుడు, జ్యోతి, బంగారప్పడు, సంతోష్ కుమార్, గోవింద్, రాంబాబు, పూడి కృష్ణంనాయుడు, కె.గోవింద్ పాల్గొన్నారు.

ప్రణాళిక విభాగంతోనే అభివృద్ధి సాధ్యం

ఎపిఎంటిపిఎ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వరరావు

మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

అభివృద్ధిలో పట్టణ ప్రణాళిక విభాగం కీలకమైందని, క్షేత్రస్థాయి విధుల నిర్వహణలో అనేక ఒత్తిళ్లు, సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని ఎపి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం నగరంలోని ఓ హోటల్లో అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్‌కు క్షేత్రస్థాయి సిబ్బంది కొరత ఉందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచీ బిల్డింగ్ ఇన్స్పెక్టర్ పోస్టులు భర్తీ కావడం లేదని చెప్పారు. పట్టణాల్లో వార్డ్ ప్లానింగ్ సెక్రటరీలకు బిల్డింగ్ ఇన్స్పెక్టర్‌గా ఇన్‌ఛార్జి అధికారాలు కల్పించారు కానీ, పూర్తి స్థాయిలో వారికి ఉద్యోగోన్నతులు కల్పిస్తే క్షేత్రస్థాయి సమస్యలు చాలా వరకు పరిష్కారమవుతాయని చెప్పారు. గ్రామ/వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులకు నూతనంగా సర్వీస్ రూల్స్ ఏర్పాటుపై ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇవ్వాలన్నారు. అనంతరం అసోసియేషన్ కార్యదర్శి మోహన్‌బాబు, జోనల్ అధ్యక్షులు వసీంబేగ్ మాట్లాడారు. సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు అబ్దుల్ సత్తార్, ఆర్‌డిపి నాయుడు, మొదటి జోన్ అధ్యక్షులు ఐ.వి.రమణ మూర్తి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, జి.కృష్ణ, రతన్ రాజు, టిపిఎస్ సునీత, మతిన్ పాల్గొన్నారు.

విద్యా హక్కు చట్టంలో టెట్‌పై సవరణ చేయాలి

విజయనగరం టౌన్ : విద్యా హక్కు చట్టంలో టెట్‌పై సవరణ చేయాలని ఎపిటిఎఫ్ (1938) రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.ఈశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఎపిటిఎఫ్ జిల్లా స్థాయి సమావేశాన్ని స్థానిక కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎం.బలరాం నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష రద్దు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఎస్.వి. పైడి రాజు, రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ ఆర్.కృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.వెంకటనాయుడు, జిల్లా సహాధ్యక్షులు ఎన్.శ్రీదేవి, అదనపు కార్యదర్శి ఎ.వి.శ్రీను, ఉపాధ్యక్షులు సిహెచ్ఎస్ మూర్తి, సిహెచ్ .రామారావు, గంట సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా ఎటిఎ ఆవిర్భావ దినోత్సవం

ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎటిఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు మువ్వల అమర్నాథ్ మాట్లాడుతూ జిఒ 3 స్థానంలో ఏజెన్సీ ఉద్యోగ నియామక చట్టం సాధించడమే లక్ష్యంగా ముందుకు వెళతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పాడి రమేష్, గౌరవ అధ్యక్షులు కొండగొర్రి చెల్లయ్య, కోశాధికారి మేకల సత్యనారాయణ, నాయకులు మండంగి కిశోర్ కుమార్, పి.వి.రమణ, కె.రమేష్, కె.శ్యామ్, బొడిపెల లక్ష్మణ పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న పాయల మురళీకృష్ణ

'పాయల'కు ఖమ్మం ఈస్తటిక్స్ అవార్డు

ప్రజాశక్తి-విజయనగరంకోట

కవిత్వంలో ప్రతిష్టాత్మకంగా ఇస్తున్న ఖమ్మం ఈస్తటిక్స్ అవార్డును విజయనగరానికి చెందిన కవి పాయల మురళీకృష్ణ అందుకున్నారు. కవిత్వ సంపుటి 'గచ్చెం చెట్టుకి అటు ఇటు'కు ఈ అవార్డు లభించింది. ఆదివారం ఖమ్మంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రూ.5 వేలు నగదుతో పాటు అవార్డును ప్రముఖ కవులు సీతారాం, ప్రతిమ, సంస్థ నిర్వాహకులు రవి నుంచి ఆయన అందుకున్నారు. ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డు రావడం పట్ల మురళీకృష్ణ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఎస్ఎఫ్ఐ నగర కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఎస్ఎఫ్ఐ నగర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఆదివారం గంట్యాడ మండలం తాటిపూడి రిజర్వాయరు వద్ద ఎస్ఎఫ్ఐ నగర మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి.రాము మాట్లాడుతూ విజయ నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రభుత్వం బహుమతిగా ఏమీ ఇవ్వలేదని, ఎన్నో ఏళ్లుగా విద్యార్థులు చేసిన అలుపెరగని కృషి వల్ల ఏర్పాటైందన్నారు. అలాంటి కళాశాలను నగరం నుంచి బయటకు తరలించి మరో ప్రాంతంలో పెట్టడం.. ఇక్కడి విద్యార్థులను మోసం చేయడమేనని ధ్వజమెత్తారు. విజయనగరంలో తిరిగి డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయకుంటే పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. నగర కార్యదర్శి కె.రాజు ప్రవేశపెట్టిన నివేదికను ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం 18 మందితో కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా కె.సూరిబాబు, ఇ.వంశీ, సహాయ కార్యదర్శులుగా జయ, సౌమ్య, ఉపాధ్యక్షులుగా రూప, కోశాధికారిగా గుణ ఎన్నికయ్యారు.

పౌరుల సామాజిక భద్రత మానవ హక్కే

డిబిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి చిట్టిబాబు

మాట్లాడుతున్న డిబిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి పి.చిట్టిబాబు

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

పౌరుల సామాజిక భద్రత మానవ హక్కేనని దోహ డిక్లరేషన్ పిలుపునిచ్చిందని దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.చిట్టిబాబు తెలిపారు. దోహాలో ఇటీవల జరిగిన ఐక్యరాజ్యసమితి సదస్సులో ప్రతినిధిగా పాల్గొన్న ఆయన.. ఆదివారం స్థానిక డిబిఎస్‌యు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంతర్జాతీయ మానవ హక్కుల ఒప్పందం ప్రకారం అన్ని రకాల వివక్షతలను, పేదరికం, ఆకలి చావులను నిర్మూలించాలని, పౌరులకు సామాజిక భద్రత కల్పించడం ప్రాథమిక హక్కేనని స్పష్టంచేశారు. అన్ని తరగతుల వారు అభివృద్ధి చెందాలని లక్ష్యంతో విధివిధానాలను అన్ని దేశాలు కలిగి ఉండాలని సదస్సు కోరిందని వివరించారు. స్వేచ్ఛగా పౌరులు తమ అభిప్రాయాలను తెలియజేసే హక్కు విరివిగా వినియోగించుకునే వాతావరణాన్ని కల్పించాలని సదస్సు కోరిందన్నారు. ఇటువంటి చారిత్రక సదస్సులో పాల్గొనడం ద్వారా బడుగు, బలహీన వర్గాల గొంతును అంతర్జాతీయ స్థాయిలో వినిపించే అవకాశం లభించిందని ఆనందం వ్యక్తంచేశారు. సమావేశంలో జిల్లా చైల్డ్ రైట్స్ ఫోరం కన్వీనర్ భవిరెడ్డి శంకర్రావు, డిబిఎస్‌యు జిల్లా కార్యదర్శి ఎంపి రాజు, మొండూరి సూర్యచంద్ర, డొమెస్టిక్ వర్కర్స్ ఫోరమ్ కోఆర్డినేటర్ కోరుకొండ వరలక్ష్మి, నాయకులు సియాధుల పార్వతి, జాన్ కెనడి పాల్గొన్నారు.

బొబ్బిలి, రాజాం సబ్ డివిజన్లలో

వరికోతలు ప్రారంభం

- మిగిలిన చోట్ల గింజ గట్టిపడే దశ
- దిగుబడి పెరిగే అవకాశం
- పత్తి రెండో కోత పూర్తి
- ముగింపు దశలో మొక్కజొన్న
- 'ప్రజాశక్తి'తో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విటి రామారావు ముఖాముఖి

బొబ్బిలి, రాజాం సబ్‌డివిజన్లలో వరి కోతలు ప్రారంభమయ్యాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విటి రామారావు తెలిపారు. మిగిలిన చోట్ల గంజకట్టే దశ నుంచి గింజ గట్టిపడే దశలో ఉన్నాయని వివరించారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది ధాన్యం దిగుబడి పెరిగే అవకాశం ఉందన్నారు. కోతలు మొదలైన ప్రాంతాల్లో పంటకోత ప్రయోగాలు మొదలు పెడుతున్నట్లు చెప్పారు. పత్తి రెండో కోత పూర్తయిందని, మొక్కజొన్న ముగింపు దశకు చేరుకుందని వివరించారు. ఈ వారం తనను కలిసిన ప్రజాశక్తికి ఆయన ముఖాముఖి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ ఇంటర్వ్యూ వివరాలు...

– ప్రజాశక్తి, విజయనగరం ప్రతినిధి

వరి పంట ప్రస్తుతం ఏ దశలో ఉంది.? ఎప్పటిలోగా కోతలు ప్రారంభమౌతాయి.?

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 2,92,500 ఎకరాల్లో వరి సాగులో ఉంది. బొబ్బిలి, రాజాం వ్యవసాయ సబ్ డివిజన్ల పరిధిలో ధాన్యం గట్టిపడే దశ నుండి కోత దశకు చేరుకుంది. అక్కడక్కడ కోతలు కూడా ప్రారంభమయ్యాయి. మిగిలిన అన్నిచోట్లా గింజకట్టే దశ నుంచి గట్టిపడే దశకు చేరుకుంది. డిసెంబర్ నెలాఖరికి వరి కోత అంతా పూర్తవుతుందని ఆశిస్తున్నాం.

ఈ ఏడాది దిగుబడి ఏ విధంగా ఉంది? గతంతో పోలిక ఏమిటి.?

ఈ ఏడాది తొలి నుంచీ వర్షాలు సహకరించడం వల్ల గతం కంటే దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందని భావిస్తున్నాం. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని బట్టి ఎకరాకు 55 నుంచి 60బస్తాల వరకు (40 కిలోల చొప్పున) దిగుబడి వస్తుందని ఆశిస్తున్నాం. కోతలు ప్రారంభమౌతున్న చోట, ముఖ్యంగా రాజాం, బొబ్బిలి ప్రాంతాల్లో పంట కోత ప్రయోగాలు చేపడుతున్నాం.

మొక్కజొన్న, పత్తి పంటల పరిస్థితి ఏమిటి.?



జిల్లాలో వరి తరువాత ఆ స్థాయిలో కాకపోయినా రెండో స్థానంలో మొక్కజొన్న, మూడో స్థానంలో పత్తి పంటలు సాగవుతున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్‌లో మొక్కజొన్న 25,070 ఎకరాల్లోనూ, పత్తి 4,955 ఎకరాల్లో సాగైంది. మొక్కజొన్న చాలా వరకు కోతలు పూర్తయ్యాయి. పత్తి రెండో కోత పూర్తయింది. పత్తి ఎకరాకు 7 నుంచి 9 క్వింటాళ్ల చొప్పున, మొక్కజొన్న ఎకరాకు 22 నుంచి 25 క్వింటాళ్ల చొప్పున దిగుబడి వస్తుందని ఆశిస్తున్నారు.

పంటల బీమా ఎంతమంది రైతులు చేసుకున్నారు? తగ్గడానికి కారణం ఏమిటి.?

పంటల బీమా సాధారణంగా వరి, పత్తి, మొక్కజొన్న, నువ్వుల పంటలకు వర్తిస్తుంది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 32,509 మంది రైతులు 46,678 ఎకరాలకు బీమా సదుపాయం పొందారు. బీమా పొందే విషయంలో ఈ ఏడాది రైతుల స్వచ్ఛంద విధానం అమల్లో ఉంది. రైతులకు వారి సొంత నిర్ణయం చేసుకునే అధికారం ఉంది. అందువల్ల గతంతో పోలిస్తే హెచ్చుతగ్గులనేవి ఉన్నాయి.

తుపాను పంట నష్టం ఎంత జరిగింది.?

ఇటీవల వచ్చిన మొంథా తుపాను కారణంగా జిల్లా వ్యాప్తంగా 1960 ఎకరాల్లో పంటనష్టం వాటిల్లింది. ఇందులో అత్యధికంగా 1900 ఎకరాల వరకు వరి ఉంది. 30 ఎకరాల్లో మొక్కజొన్న, 25 ఎకరాల్లో పత్తి, మిగిలిన ఐదు ఎకరాల్లో మినప పంట ఉన్నాయి. ఈ మేరకు గుర్తించిన పంట నష్టాన్ని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ఇప్పటికే నివేదించాం.

ప్రభుత్వం తరపున ఇతర సాయం ఏమైనా రైతులకు అందిందా.?

అర్హులైన రైతులందరికీ అన్నదాత సుఖీభవ వంటి సబ్సిడీ పథకాలు, ఇతర శాఖా పరమైన క్షేత్ర స్థాయి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు జరిగాయి. తద్వారా విత్తనాలు, ఎరువులు సకాలంలో కొనుక్కోగలిగారు. వాటిపైనా ప్రభుత్వం సబ్సిడీలు ఇచ్చింది. అంతేకాకుండా పంట బీమా పథకం గురించి అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాం.

ఇపిఎఫ్ కనీస పెన్షన్ రూ.9వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి - బొబ్బిలి

ఇపిఎఫ్ కనీస పెన్షన్ రూ. 9వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకరరావు, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.శేషగిరిరావు డిమాండ్ చేశారు. పట్టణంలో ఆదివారం వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 20కోట్ల మంది కార్మికులు నుంచి వసూలు చేసిన పిఎఫ్ సొమ్ము రూ. 25 లక్షల కోట్లు ఉన్నప్పటికీ కార్మికులకు మాత్రం రూ. 700 నుంచి 2 వేలు లోపు మాత్రమే పెన్షన్ ఇవ్వడం అన్యాయమన్నారు. ఇపిఎఫ్ సొమ్మును షేర్ మార్కెట్లో పెట్టాలని కేంద్రం చర్యలు చేపట్టడం దుర్మార్గమన్నారు. అదానికు ఇపిఎఫ్ సొమ్ము దారదత్తం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. కార్మికులకు కనీస పెన్షన్ రూ. 9 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పారాది వంతెన నిర్మాణం వేగవంతం

ప్రజాశక్తి -బొబ్బిలి

పారాది వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని ఎమ్మెల్యే బేబినాయన కోరారు. వంతెన నిర్మాణ పనులు, కాజ్వేను ఆదివారం ఆయన పరిశీలించారు. వంతెన నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు పనులు ముమ్మరం చేసే బిల్లులు సకాలంలో అయ్యేలా చూస్తానని కాంట్రాక్టర్కు హామీ ఇచ్చారు. కాజ్వేను పరిశీలించారు. కాజ్ వే బాగు చేసేందుకు రూ.12లక్షలు కలెక్టర్ ఇస్తారని, పనులు ప్రారంభించి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆయనతో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, కార్యకర్తలు ఉన్నారు.



లక్ష్మికి నివాళులర్పిస్తున్న నాయకులు, మాట్లాడుతున్న జయరాజు

ఆతవ లక్ష్మికి ఘన నివాళి

ప్రజాశక్తి - వేపాడ

మండలంలోని ఆతవ గ్రామానికి చెందిన ప్రజా గాయకుడు ఆతవ ఉదయ భాస్కర్ సతీమణి లక్ష్మి పుణ్యానమోదన కార్యక్రమాన్ని ఆదివారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుంచి కళాకారులు పాల్గొని లక్ష్మి చిత్రపటం వద్ద ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కళాకారుడు, రచయిత జయరాజు మాట్లాడుతూ ఈ స్థాయికి ఉదయభాస్కర్ ఎదగడానికి తన భార్య లక్ష్మి ప్రోత్సాహం ఎనలేనిదని ఆమె చేసిన త్యాగం మరువలేదని కొనియాడారు. స్థానిక ఎంపిడిఒ సిహెచ్ సూర్యనారాయణ, టిడిపి మండల అధ్యక్షుడు గొంప వెంకటరావు, సివిరామన్ హైస్కూల్ ప్రిన్సిపల్ ఆర్వి రమణ, కంచరపాలెం కామరాజు, గంటానా అప్పారావు, గ్రామ సర్పంచ్ వేమన రామనాయుడు, ఆతవ జై భీమ్ కళామండలి నాగరాజు, డప్పు రాజు, టిడిపి గ్రామ పెద్ద సిరికి రమణ, పలువురు అంబేద్కర్ సంఘాల సభ్యులు పాల్గొని ఆమె చిత్ర పటం వద్ద నివాళులర్పించారు.

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి- బాడంగి

మండలంలోని గజరాయునివలస గ్రామానికి చెందిన పూడి శ్రీను ఆనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆయనకు సిఎం రిలీఫ్ పండ్ నుంచి రూ. 50వేలు చెక్కును ఎమ్మెల్యే బేబినాయన విడుదల చేశారు. ఆ చెక్కును ఆదివారం సర్పంచ్ సత్తిబాబు,ఉప సర్పంచ్ కాము నాయుడు, ఎంపిటిసి గౌరు, మాజీ ఎంపిటిసి సత్య నారాయణ, చిన్నారావు, రామినాయుడు బాధితుడుకు చెక్కును అందించారు. టిడిపి పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా సర్పంచ్ సత్తిబాబు స్పష్టం చేశారు.

ఉచిత కుట్టుమిషన్ శిక్షణ పూర్తి

ప్రజాశక్తి - పూసపాటిరేగ

మండలంలోని పేరాపురంలో బ్యూలామినిస్ట్రీస్ చర్చిలో పిఎస్ఎం మినిస్ట్రీస్ -42 మూడు నెలల ఉచిత కుట్టుమిషన్ కోర్స్ మొదటి బ్యాచ్ ఘనంగా పూర్తి చేశారని పేరాపురం చర్చ్ పాస్టర్ శామ్యూల్ రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ముందు శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెనుకబడిన గ్రామీణ ప్రాంతంలో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఆర్థిక ప్రయోజనాలను సమకూరుస్తుందని ఈ శిక్షణను ఉపయోగించుకోవాలని అన్నారు. మహిళలు సామాజిక కార్యక్రమాలలో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రౌతు శ్రీరామమూర్తి, మాజీ సర్పంచ్ బొంతు ఉమా, గ్రామ పెద్దలు కోరాడ మహేష్, సీనియర్ జర్నలిస్ట్, ప్రజాశక్తి జిల్లా ఇంచార్జ్ తాలాడ బుజ్జిబాబు, కుట్టుమిషన్ శిక్షకులు తాలాడ అరుణ, మురళి, రాము శిక్షణ నేర్చుకున్న మహిళలు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను పరిశీలిస్తున్న సంక్షేమాధికారి రాజులమ్మ

హాస్టల్ను పరిశీలించిన బిసి సంక్షేమాధికారి

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - నెల్లిమర్ల

మొయిద బిసి సంక్షేమ వసతి గృహాన్ని బిసి సంక్షేమ సహాయాధికారి వి.రాజులమ్మ ఆదివారం పరిశీలించారు. ప్రజాశక్తిలో వెలువడిని వసతి కష్టాల కథనానికి స్పందించిన ఆమె వసతి గృహాన్ని సందర్శించి తనిఖీ చేశారు. వసతి గృహంలో అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని, గతంలో లోతు ప్రాంతంలో వసతి గృహం నిర్మించడం వల్ల వరదనీరు వసతి గృహంలోకి వస్తుందని సమస్యను ఉన్నతాధికార్ల దృష్టికి తీసుకువెళ్తామని ఆమె చెప్పారు. అనంతరం ఆమె పిల్లలతో మాట్లాడి భోజనం వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిశీలనలో వసతి గృహం సంక్షేమధికారి పతివాడ కన్నంనాయుడు ఉన్నారు.

సచి'వలయం'

- సర్వేలతో ఇబ్బందులు పడుతున్న సిబ్బంది
- సేవలపై విమర్శలతో మరింత సతమతం
- తప్పని రాజకీయ ఒత్తిడి, వేధింపులు

ప్రజలకు అండగా, సేవలందించడంలో ఎప్పుడూ ముందుండే సచివాలయ సిబ్బంది ఇప్పుడు తీవ్ర ఆవేదనలో మునిగిపోయారు. ఎండా వాన లెక్క చేయకుండా పనిచేస్తున్న వారిపై కొంత మంది కావాలనే విమర్శలు గుప్పించడం రాజకీయ ఒత్తిళ్లు చేయడంతో పనిచేసేందుకు సతమతమవుతున్నారు. దీనికి తోడు రాజకీయ వేధింపులు, ప్రభుత్వం సర్వేలు వారిని మరింత వేదనకు గురి చేస్తున్నాయి. దీంతో వారంతా మానసిక ఒత్తిడికి గురవుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తమ సమస్యలను పరిష్కరించాలని ఎక్కడికక్కడ ఎంపిడిఒలకు వినతులిచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి.



సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపిడిఒకు వినతి పత్రాన్నిస్తున్న సచివాలయ ఉద్యోగులు(ఫైల్)

ప్రజాశక్తి- సంతకవిటి

మండలంలోని 24 సచివాలయాల్లో సిబ్బంది కష్టపడి సేవలు అందిస్తున్నా సేవలకు బదులుగా విమర్శలే ఎదురవుతున్నాయని వారంతా వాపోతున్నారు. వాస్తవానికి ప్రతి సచివాలయంలో జనాభా ప్రాతిపదికన 7, 8 మంది సిబ్బంది ఉండాలి. కానీ సిబ్బంది కొరత వల్ల కొన్ని చోట్ల 3, 4 సిబ్బంది మాత్రమే ఉంటున్నారు. పైగా వీరిలో కొంత మందికి రెండు మూడు గ్రామాల బాధ్యతలు అప్పగించడ, మరి కొంత మంది ఫీల్డ్కి వెళ్లిపోవడంతో సచివాలయంలో ఇద్దరు ముగ్గురు మాత్రమే కనిపిస్తున్నారు. దీంతో చాలా మంది సచివాలయ సిబ్బంది రావటం లేదని విమర్శలు చేస్తున్నారు. కరోనా కాలంలో కూడా వెనకడుగు వేయకుండా సేవలందించిన వారు, ఇప్పుడు సిబ్బంది కొరతతో ప్రజా సేవలలో ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నా, విమర్శలే ఎదురవుతున్నాయని వాపోతున్నారు. పూర్తి స్థాయి సిబ్బంది లేకపోవడం వల్ల పనిలో జాప్యం జరుగుతోందని సిబ్బందిని సరిపడా నియమిస్తే పని చేసేందుకు తమకు ఎటువంటి అభ్యంతరము లేదని చెబుతున్నారు.

జిఒ 11ను రద్దు చేయాలని నిరసన

సచివాలయ సిబ్బందిని ఇబ్బంది పెట్టే జీవో 11ను రద్దు చెయ్యాలని గతంలో కలెక్టరేట్ వద్ద సచివాలయ సిబ్బంది నిరసన తెలిపారు. సర్వేల నుంచి తమను తప్పించాలని, సచివాలయంలోనే ప్రజలకు సేవా చేసే పరిస్థితి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. జాబ్చార్ట్ అమలు చేయాలని, ప్రమోషన్లు ఇవ్వాలని, మదర్ డిపార్ట్మెంట్లతో అనుసంధానం కల్పించాలని ఉన్నత అధికారులకు వినతి పత్రాలు అందజేస్తున్నారు. కానీ ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారం చేయడంలో విఫలం అయిందని వారు వాపోతున్నారు.

రాజకీయ ఒత్తిళ్లతో మరింత ఇబ్బంది

పలు సచివాలయాల్లో సచివాలయ సిబ్బంది రాజకీయ ఒత్తిళ్లకు బలైపోతున్నారు. స్థానిక రాజకీయ నాయకుల వేధింపులు, ఆదేశాల మధ్య సమతుల్యం పాటించడం కష్టమవుతోంది. ప్రతి గ్రామంలో వైసిపి, టిడిపితో పాటు జనసేన వేరు వేరు గ్రూపులు ఉండటం, టిడిపిలోనే రెండేసి గ్రూపులు ఉండటంతో తాము చెప్పిన పని చేయాలని ఒక గ్రూపు, లేదు తాము చెప్పిన పని ముందు చేయాలని మరో గ్రూపు ఇలా సిబ్బందిపై ఒత్తిడి చేయడంతో చాలా మంది పనిచేసేందుకు ఇబ్బంది పడుతున్నారు. కొంత మంది సెలవు పెట్టి వెళ్లిపోతున్న సందర్భాలూ ఉన్నాయి.

సమస్యలను పరిష్కరించాలి

సచివాలయ సిబ్బంది జాబ్చార్ట్ అమలు చేసి వారి సమస్యలను పరిష్కరించాలి. ప్రమోషన్లు ఇచ్చి, మదర్ డిపార్ట్మెంట్లతో అనుసంధానం కల్పించాలి. ఖాళీగా ఉన్న సచివాలయ సిబ్బందిని వెంటనే నియమించాలి. సిబ్బంది పై రాజకీయ వేధింపులు తగ్గించాలి. సచివాలయాలకు మూగ జీవుల మందులు సరఫరా చేయాలి.

గురుగుబెల్లి కిరణ్కుమార్,
డెమోక్రటిక్ జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

సచివాలయంలో మందుల కొరత

సచివాలయాల్లో పశుసంవర్ధక శాఖ సిబ్బంది వద్ద వెటర్నరీ మందులు అందుబాటులో లేకపోవడంతో మూగజీవులకు సరైన వైద్యం అందించలేకపోతున్నామని సిబ్బంది వాపోతున్నారు. సచివాలయల్లో ఒక్క వ్యాక్సిన్ తప్ప ఇతర ఔషధాలు లేకపోవడం వల్ల పాడిరైతుల పరిస్థితి దయనీయంగా మారిందని సచివాలయాల్లో పశువులకు కావాల్సిన మందులను అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు.

వేధిస్తున్న సిబ్బంది కొరత

గ్రామ, వార్డు సచివాలయాల్లో సర్వేయర్లు, పంచాయతీ సెక్రటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వెటర్నరీ అసిస్టెంట్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు కొరత ఉంది. అందువల్ల మిగతా సిబ్బందిపై అదనపు బాధ్యతలు పడుతున్నాయని చెబుతున్నారు. ఆన్లైన్ యాప్ల వల్ల సమస్యలు మరింత పెరిగాయని సిబ్బంది వాపోతున్నారు. సిగ్నల్ సమస్యల వల్ల ప్రజల వివరాలు అప్లోడ్ చేయడం కష్టమవుతోందని దీంతో పని ఒత్తిడి రెట్టింపవుతోందని చెబుతున్నారు. దీనికి ప్రజలు విమర్శలు చేయకుండా తమకు సహకారం అందిస్తే మరింత ఉత్సాహంగా పనిచేసేందుకు వీలుంటుందని చెబుతున్నారు.

సమ న్యాయం అందరి హక్కు

జిల్లా జడ్జి బబిత

డెంకాడ: సదస్సులో మాట్లాడుతున్న జిల్లా జడ్జి బబిత

ప్రజాశక్తి- డెంకాడ

సమన్యాయం పొందడం అందరికీ మన రాజ్యాంగం కల్పించిన హక్కు అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత అన్నారు. పేదరికం, ఇతరత్రా కారణాలవల్ల ఏ ఒక్కరు కూడా న్యాయం పొందకుండా ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని డి కొల్లాంలో జాతీయ న్యాయ సేవల దినోత్సవంలో భాగంగా న్యాయ సేవలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సి, ఎస్టి, నిరుపేదలు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు తదితర వర్గాలకు చెందిన వారికి ఉచిత న్యాయ సహాయం, సలహాలు పొందే అవకాశాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ అందిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఏ.కృష్ణప్రసాద్, డిఎస్పి ఆర్.గోవిందరావు, డి కొల్లాం సర్పంచ్ అట్టాడ కృష్ణ, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.రవిబాబు, న్యాయవాదులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బొబ్బిలి: ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి హేమ స్రవంతి జానకిరామ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోహిణిరావు అన్నారు. స్థానిక కోర్టులో ఆదివారం న్యాయ సేవల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా జీవనం సాగిస్తే ఎటువంటి గొడవలూ ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫోరమ్ అధ్యక్షరాలు జి.మానస, న్యాయవాదులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట: ఉచితంగా ఇస్తున్న న్యాయ సేవలను వినియోగించుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా కమిటీ చైర్పర్సన్ బి. కనకలక్ష్మి తెలిపారు. మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక వివేకానంద జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమయాన్ని వృథా చేయకుండా చదువుతో పాటు జీవ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్కోట న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షులు బి. వెంకట్రావు, సీనియర్ న్యాయవాదులు అల్లు సత్యాజి, బి. సత్యనారాయణ, వారాధి ఈశ్వరరావు, డబ్ల్యూయన్ శర్మ, బొబ్బిలి రామకృష్ణ, యమ్.అనురాధ, ఎస్ఐ సత్యన్నారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ మజ్జి భాస్కరరావు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం సబ్ జైల్ను న్యాయమూర్తి సందర్శించి ఖైదీలతో మాట్లాడారు. వారి అవసరాలను తెలుసుకొని సిబ్బందికి సూచించారు.

ముగిసిన 'లెండి ' ఎన్ఎస్ఎస్ శిబిరం

ప్రజాశక్తి- డెంకాడ

లెండి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో దువ్వుపేట గ్రామంలో వారం రోజులు పాటు నిర్వహించిన ప్రత్యేక సేవా శిబిరం ఆదివారంతో ముగిసింది. చివరి రోజు గ్రామంలో ఎన్ఎస్ఎస్ పిఒ డాక్టర్ రవితేజ అధ్యక్షతన అనిట్స్ హాస్పిటల్తో కలిసి సమగ్ర వైద్య, దంత పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 150 మంది ప్రజలకు డాక్టర్లతో ఉచిత సంప్రదింపులు, స్క్రీనింగ్లు, చికిత్సలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నారాయణ రావు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు వాలంటీర్లు యశ్వంత్, తనుశ్రీ, నవ్య, దినేష్, దీక్షిత, జానని, షజిద్ పాల్గొన్నారు.

మెరకముడిదాం: పోస్టర్ను ఆవిష్కరిస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు

ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టండి

ప్రజాశక్తి- మెరకముడిదాం

కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని వైసిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఈ నెల 12న నిర్వహించన్ను ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం చిన్నబంటుపల్లిలో వైసిపి మండల అధ్యక్షులు కోట్ల విశ్వేశ్వరరావు మిల్లు ఆవరణలో ధర్నాకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతుందని, వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లే భాధ్యత వైసిపి నాయకులు, కార్యకర్తలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, శిరువూరు వెంకటరమణరాజు, బూర్లె నరేష్కుమార్, కె.ఎస్.ఆర్.కె. ప్రసాద్, సర్పంచులు పెనుమజ్జి అప్పలనారాయణ, అట్టాడ దేవదాస్, ఎంపిటిసి చందక చిరంజీవినాయుడు, సర్పంచ్ ప్రతినిధులు పప్పల కృష్ణమూర్తి, ఎస్ సీతారామరాజు, బొత్స మోహన్రావు, చిన బంటుపల్లి ఎంపిటిసి ప్రతినిధి పల్లి కృష్ణమూర్తి నాయుడు, ఎస్.శ్రీనివాసరావు, గిడిజాల సింహాచలం, సరిది గోవింద తదితరులు పాల్గొన్నారు.

డెంకాడ: మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 12న నెల్లిమర్లలో చేపట్టనున్న నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కోరారు. మోపాడ తన స్వగృహం వద్ద మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేప్టనున్న నిరసన కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు పిన్నింటి తమ్మి నాయుడు, నెల్లిమర్ల జడ్పిటిసి గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపిపిలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, నియోజకవర్గ యువజన అధ్యక్షులు బడ్డుకొండ ప్రదీప్నాయుడు, నాయకులు పతివాడ కృష్ణవేణి, రేగాన శ్రీనివాసరావు, బడ్డుకొండ రమేష్ నాయుడు, బమ్మిడి వెంకటరమణ, కరుమజ్జి త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

ప్రజాశక్తి-కంటోన్మెంట్

నగరంలో టుటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వైఎస్ఆర్ నగర్లో వివాహిత అదృశ్యమైనట్లు ఆదివారం కేసు నమోదైంది. వైఎస్ఆర్ నగర్లో యండమూరి కృష్ణ పృథ్వీ భార్య శ్రావణి, కుమార్తె యశస్విని కలిసి నివాసం ఉంటున్నారు. ఈ నెల 7న కృష్ణ ఓ ప్రైవేట్ సంస్థలో విధులు నిర్వహించడానికి వెళ్లాడు. సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా భార్య ఇంట్లో కనిపించలేదు. చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో వెతికినా కనిపించకపోవడంతో ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో టుటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి : ఎస్పి

ప్రజాశక్తి-విలేకర్ల బృందం

గ్రామాలలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పి ఏ.ఆర్.దామోదర్ సూచించారు. ఆదివారం ఆయన సంతకవిటి రాజాం, తెర్లాం, బాడంగి, రామభద్రపురం, బొబ్బిలి పోలీస్ స్టేషన్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ప్రజలతో మమేకమై, సమస్యలను సత్వరంగా పరిష్కరించాలని సూచించారు. పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్న ఎస్పి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. స్టేషన్ పరిసరాలు సుందరీకరణిగా ఉండాలన్నారు. అనంతరం పోలీస్ సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు. పలు రికార్డులను, కేసుల వివరాలను పరిశీలించారు. పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. డిజిటల్ అరెస్ట్ అంటూ ఫోన్స్ వస్తే నమ్మవద్దని చెప్పారు. మాదక ద్రవ్యాల రవాణా, వాడకం నిర్మూలనే ప్రధాన ధ్యేయమని ఎస్పి దామోదర్ తెలిపారు. రామభద్రపురం స్టేషన్ పరిధిలో గంజాయి, నేరాల నియంత్రణలో సిఐ, ఎస్ఐ సిబ్బంది సమన్వయంతో పనిచేయడం సత్ఫలితాలు ఇచ్చిందన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని సిబ్బంది పనిచేస్తే నేర నియంత్రణ సులభతరం అవుతుందన్నారు. గంజాయి రహితంగా బొబ్బిలిని తీర్చి దిద్దుతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట చీపురుపల్లి డిఎస్పి రాఘవులు, బొబ్బిలి డిఎస్పి భవ్యరెడ్డి, రాజాం టౌన్ సీఐ అశోక్ కుమార్, బొబ్బిలి రూరల్ సిఐ కె.నారాయణరావు, సంతకవిటి, బాడంగి, రామభద్రపురం, బొబ్బిలి, రాజాం ఎస్ఐలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం: పోలీసు స్టేషన్లో సిబ్బందికి పలు సూచనలు చేస్తున్న ఎస్పి దామోదర్

అమలు నోటీసు
మహారాజశ్రీ బొబ్బిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
E.P. 3/2024; O.S. 37/2020

రెడ్డి సోములు ......డి. హెచ్.ఆర్
బొత్స ఆదర్శ గాంధీ ......జె.డి.ఆర్

టు,
బొత్స ఆదర్శ గాంధీ, తండ్రి సత్యం నాయుడు 10-52/9F, స్వామి వారి వీధి, బొబ్బిలి, విజయనగరం జిల్లా.

పై నెంబర్ అమలు **తే. 27.11.2025** దీని వాయిదా అయి ఉన్నది . ఆ దినము మీరు శ్రీ కోర్టు వారి యెదుట **ఉదయం 10.30 ని॥లకు** స్వయముగా గాని, మీ అధీకృత ఏజెంట్ ద్వారా గాని హాజరై మీ వాదన దాఖలు చేసుకోగలరు. లేనియెడల మీ పరోక్షమున పై దావా పరిష్కరించబడును.

(శ్రీ కోర్టువారి ఆదేశములతో)

తిరుపతి పాణిగ్రాహి
వాదితరపు న్యాయవాది
బొబ్బిలి

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIZIANAGARAM
I.P.No.18/2025

Between:
Karumajji Nagaraju ....Petitioner
And:
Palli Lakshmana and 15 others
... Respondents

To
1 to 16 respondents
1. Palli Lakshmana S/o Appalanaidu, Badukondapeta Village, Vizianagaram mandal and district.
2. Talari Apparao S/o late Adi, Badukondapeta Village, Vizianagaram mandal and district.
3. Korada Srinu S/o late Appalanaidu, Badukondapeta Village, Vizianagaram mandal and district.
4. Badukonda Ramana S/o late Narsimhappaadu, Badukondapeta Village, Vizianagaram mandal and district.
5. Palli Appalanaidu S/o Pentayya, Badukondapeta Village, Vizianagaram mandal and district.
6. Pathivada Vasudeva S/o late Appalanaidu, Badukondapeta Village, Vizianagaram mandal and district.
7. Badukonta Apparao S/o late Nacchodu, Badukondapeta Village, Vizianagaram mandal and district.
8. Palli Kasulu W/o Pedinaidu, Badukondapeta Village, Vizianagaram mandal and district.
9. Attada Annapurna W/o late Gopalam, Badukondapeta Village, Vizianagaram mandal and district.
10. Kosara Lakshmi D/o Narayana, Badukondapeta Village, Vizianagaram mandal and district.
11. Talari Pydinaidu S/o late Appili, Badukonda peta Village, Vizianagaram mandal and district.
12. Kosara Suseela W/o Gowrinaidu, Badukondapeta Village, Vizianagaram mandal and district.
13. Kosaru Suryanarayana S/o late Narayana, Badukondapeta Village, Vizianagaram Mandal and district.
14. Mullu Narayanappadu S/o late Narasimhulu, Badukondapeta Village, Vizianagaram Mandal and district.
15. Karumajji Narasinga Rao S/o Pydinaidu, Chintaladivada Village, Denkada Mandal, Vizianagaram district.
16. Korada Revathi W/o Pandu, Koradapeta Village, Padmanabham mandal, Visakhapatnam district.

NOTICE

Please take notice that the above name petitioner has filed the above petition against the respondents declaring the petitioner as insolvent on the file of the honourable court of the Principal Civil Judge (Senior Division) at Vizianagaram, Andhra Pradesh state and for the reason of non service of notices to the respondents 1 to 16, this notice is to be published in the paper enabling the respondents 1 to 16 to appear before this Honourable Court as per the orders of the Honourable Court.

So the respondents 1 to 16 should appear before this Honourable court on **10-12-2025 at 10-30 A.M** either individually or through Advocate as per the order of the Honourable Principal Civil Judge (Senior Division) at Vizianagaram, in default of your appearance on that day the petition will be heard and determined in your absence basing on the material available in the court.

Sri K. Surya Tej
Advocate, Vizianagaram
Mobile: 86888 88399

ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి- సంతకవిటి

మండలంలోని తలతంపర గ్రామంలో నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది, కేవలం జ్ఞానంతో సాధించగలమని నిరూపించిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు, ఎంపిటిసి వల్లూరు గణేష్, టిడిపి మండల అధ్యక్షులు గట్టి భాను, పిఏసిఎస్ చైర్మన్ చెలికాని మహేష్ కుమార్, సమతం శ్రీను పాల్గొన్నారు.

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్

విగ్రహ ఆవిష్కరణను బహిష్కరించిన దళిత జెఎసి

తలతంపర గ్రామంలో చేపట్టిన అంబేద్కర్ విగ్రహవిష్కరణ కార్యక్రమం వివాదాస్పదంగా మారింది. నియోజకవర్గ దళిత సంఘాల జెఎసి నాయకులు ఈ కార్యక్రమాన్ని బహిష్కరించారు. ఆవిష్కరణ కార్యక్రమంపై తమకు ఎటువంటి సమాచారమూ ఇవ్వలేదని, కార్యక్రమ ఏర్పాట్లలో సంతకవిటి దళిత నాయకులను పక్కన పెట్టారని జెఎసి నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో జెఎసి నిర్ణయం ప్రకారం అంబేద్కర్ వాదులు ఆవిష్కరణకు దూరంగా ఉన్నారు. ఇక ఈ కార్యక్రమానికి విడుదల చేసిన కరపత్రంలో జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేరు ప్రోటోకాల్ ప్రకారం లేకపోవడంపై కూడా విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో తలతంపరలో జరిగిన విగ్రహవిష్కరణ వేడుక దళిత వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

NOTICE
IN THE HON'BLE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
O.S.No.665/2024

Between:
Punjab National Bank, Vinayak Nagar Branch, Vizianagaram, rep. by its Manager. .....Plaintiff
And:
M/s. SRI FURNITURE rep. by its Partner Moida Ramanamma & another.
...Defendants

To,
Defendant No.2:
M/s. SRI FURNITURE rep. by its Partner Matcha Siva Prasad, S/o. Late Viswanadham aged about 50 years, resident of Plot No.45, D.No.20-21-33, Vinayak Nagar, Vizianagaram.

Please take notice in the above matter. which was filed against you and another for realization of the outstanding, loan amount. The matter stands posted to **26/11/2025** for your appearance either in person or through your Advocate at **10 A.M.** in the above court. If you fail to appear, the matter will be proceeded ex-parte in your absence.

Dhavala Venkata Rao,
ADVOCATE
Vzianagaram.
Ph:9440194894

ప్రకటన
మహారాజశ్రీ విజయనగరం జిల్లా కోర్టు
AOP 3/22

Between :
నక్కా సువర్ణ మేరీ జాయ్ ...పిటిషనర్/అప్పిలెంట్
And :
M/s శ్రీరామ్ సిటి యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, విజయనగరం .....రెస్పాండెంట్

పై నెంబరు కేసులో రెస్పాండెంటులు 3 మరియు 4 లు అయిన గజపతినగరంనకు చెందిన జతింద్ర కుమార్ పురోహిత్, S/o సుక్రాజ్ మరియు గేదెల సూర్యకుమార్, S/o మోహనరావులకు నోటీసులు అందని కారణంగా శ్రీ కోర్టువారు ఈ పత్రికా ప్రకటన ద్వారా పై ఆసామీలకు నోటీసులు జారీ చేసియున్నారు. కావున పై ఆసామీలు ఇరువురు **తే 19-11-2025**దిన జిల్లా కోర్టు విజయనగరంలో ఉదయం **10-00 గం॥ల**కు స్వయంగా కాని, న్యాయవాది ద్వారా కాని హాజరై మీ వాదనను వినిపించవలసిందిగా శ్రీ కోర్టువారు ఆదేశించి యున్నారు. లేని యెడల పై వ్యక్తులకు ప్రతికూలముగా శ్రీ కోర్టువారు నిర్ణయం తీసుకోనుట జరుగునని ఈ ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.

కూరెళ్ళ నాగభూషణరావు
శిరిపురపు సత్యారావు
కోరాడ సాయికుమార్
న్యాయవాదులు, విజయనగరం,
సెల్ : 9441568472

విజయనగరం
తేది :9-11-2025

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE VIZIANAGARAM
I.A.380/2023, I.A.381/2023, I.A.382/2023, I.A.383/2023 IN OS.259/2013

Between:
Uppada Lakshmi ....Petitioner/Plaintiff
A n d:
Kilumu Appanna and others
....Respondents/Defendants

To,
R3. Kilumu Naresamma W/o late Appanna, R/o Dallipeta Village, Bhogapuram Mandal, Vizianagaram district.
R4. Kilumu Rama Krishna Reddy S/o late Appanna, Rest ditto.
R5. Kilumu Narayana Murthy S/o late Appanna, Rest ditto.
R6. Kilumu Narasanna S/o late Appanna, Rest ditto.
R7. Dalli Kanthamma W/o Sureddy, Rest ditto.

Please take notice that the petitioner/plaintiff filed the above petitions in the above suit, in which the Honourable court was pleased to order notice to all of you and posted the above matter on **17.11.2025** for your appearance.

Therefore all of you are hereby informed to attend before the Honourable Court on that day at **10.30 A.M** either in person or by your pleader without fail. Failing which, the matter will be decided in your absence in accordance with law.

Vizianagaram
Dt: 9.11.2025

P.R.V.Prasad
ADVOCATE
Vizianagaram

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగదీశ్వరి

సంతాన సాఫల్య శిబిరాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

మండల కేంద్రంలో వర్తక సంఘం భవనంలో ఏర్పాటు చేసిన పార్వతీపురానికి చెందిన జయశ్రీ హాస్పటల్ వారి కుటుంబ్ ఐవిఎఫ్ సెంటర్, సంతాన సాఫల్య శిబిరాన్ని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సంతాన సాఫల్య ఉచిత శిబిరాన్ని సంతానం లేని దంపతులు, సంతాన సమస్యలు ఉన్నవారు వినియోగించుకోవాలని కోరారు. సమస్య ఉన్న దంపతులు పరీక్షలు చేసుకుని వైద్యులు సూచించిన సూచనలు పాటించాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ ప్రభాకర్ రావు, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, వైద్యులు వివేక్, ధీరజ్, కూటమి నాయకులు, కార్యకర్తలు, వర్తక సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

టార్పాలిన్లు పంపిణీ చేయాలి

ప్రజాశక్తి - కొమరాడ

గిరిజన రైతులకు వెంటనే టార్పాన్లు పంపిణీ చేయాలని సిపిఎం నాయకులు కొల్లి సాంబమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిరిజన రైతులు పండించిన వరి, మొక్కజొన్న, పత్తి ఇతర పంటలు వర్షానికి, ఎండల నుంచి కాపాడుకోవడానికి, పూరిళ్లను కప్పుకోవడానికి ఇవి ఉపయోగపడతాయన్నారు. గతంలో పార్వతీపురం ఐటిడిఎ పరిధిలో సబ్సిడీ రూపంలో టార్పాన్లు ఇచ్చే వారన్నారు. వైసిపి హయాంలో ఒక్క టార్పాన్ కూడా గిరిజన రైతులకు ఇచ్చే పరిస్థితి లేదని, కనీసం కూటమి ప్రభుత్వం కూడా ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే గిరిజన రైతులకు ఐటిడిఎ ద్వారా సబ్సిడీ రూపంలో గిరిజన రైతులకు టార్పాన్లు పంపిణీ చేసి అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో గిరిజన సంఘం నాయకులు హెచ్.లక్ష్మయ్య పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులు

విద్యార్థులకు ప్రతిభా పరీక్ష

ప్రజాశక్తి - పాలకొండ

సరదా చదువులు సంస్థ ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి టాలెంట్ హంట్ పరీక్ష స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంస్థ కన్వీనర్, కోకన్వీనర్ ఎన్‌వి రమణ, సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డిఇఒ పి.కృష్ణమూర్తి, ప్రత్యేక అతిథిగా రిటైర్డ్ డిఇఒ తిరుమల చైతన్య, ముఖ్య పర్యవేక్షణ అధికారిగా వీరఘట్టం ఎంఇఒ-2 ఆర్.ఆనందరావు వ్యవహరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఇఒ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రేరణ కలిగిస్తాయని, మిగిలిన ఉపాధ్యాయులకు ఈ కార్యక్రమాలు ముున్ముందు మరిన్ని రూపకల్పన చేయడంలో తోడ్పడతాయని నిర్వాహకులను అభినందించారు. మామిడి వేణుగోపాల నాయుడు ద్వారా మొదటి ర్యాంకు గొడ్డు చైతన్య రూ.5వేలు, రెండో ర్యాంకు ఎం.వంశీకృష్ణ, అంబకండి పాఠశాలకు రూ.3వేలు, మూడో ర్యాంకు తప్పటపల్లి పాఠశాలకు చెందిన ఐ.లహరికి రూ.2వేలు, తదుపరి ఏడు ర్యాంకులకు సంస్థ తరపున రూ.500 చొప్పున అందజేశారు. అలాగే ప్రత్యేక అతిథిగా వచ్చిన తిరుమల చైతన్య ఒక్కొక్కరికి మరో రూ.500 చొప్పున అందజేశారు. ఆరు ర్యాంకులకు ఒక్కొ క్కరికి రూ.500 ఇచ్చారు. వీటితోపాటు జ్ఞాపికలు సర్టిఫికెట్లు అందజేశారు.

అడ్వెంచర్ పార్కుకు పోటెత్తిన పర్యాటకులు

ప్రజాశక్తి - సీతంపేట

స్థానిక ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ ఆదివారం పర్యాటకులతో పోటెత్తింది. కార్తీక మాసం అందులో ఆదివారం కావడంతో పర్యాటకులతో ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ పోటెత్తింది. పార్కులో అందాలను ఆశ్వాదించడానికి జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా పర్యాటకులు తరలివచ్చారు. జల విహార్ వద్ద బోట్ షికారు చేశారు. ఆకాశంలో స్కై సైకిలు ఎక్కి చక్కెర్లు కొట్టారు. ఆల్రెడీ వెహికల్ ఎక్కి పార్క్ చుట్టు ముట్టారు. 5డి థియేటర్ వద్ద అబ్బురు పరిచే హర్రర్ పిక్చర్ వీక్షించారు. ఆనంద విహార్ వద్ద డాన్సులు వేశారు. మెట్టు గూడ జలపాతాన్ని సందర్శించారు

తపాలా శాఖ అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - సీతంపేట

తపాల శాఖ అభివృద్ధికి యూనియన్ కృషి చేయాలని బిపిఇఎ) డివిజన్ సెక్రెటరీ రణస్థలం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (బిపిఇఎ) ద్వితీయ మహాసభ స్థానిక సామాజిక భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ సభ్యులు వారి వారి విభాగాల్లో ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్ పదవులు ప్రత్యక్ష ఎన్నిక విధానంలో ఎన్నిక నిర్వహించి సభ్యులందరి ఆమోదంతో ఎన్నుకున్నారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ మీ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని, తద్వారా తపాలా శాఖ అభివృద్ధికి యూనియన్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో పార్వతీపురం డివిజనల్ ప్రెసిడెంట్ అలమండ రవిబాబు, ట్రెజర్ శివరాం, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

కళింగ వైశ్యుల ఐక్యతతోనే సాధికారత

ప్రజాశక్తి - భామిని

కళింగ వైశ్యుల్లో పేదలకు అండగా ఉండి, సహాయపడాలని, మనమంతా ఐక్యంగా ఉంటేనే హక్కుల సాధనకు, సాధికారతకు దోహదం చేస్తుందని కళింగ వైశ్య రాష్ట్ర అధ్యక్షులు బోయిన గోవింద రాజులు అన్నారు. మండలంలోని అనంతగిరి తోటలో భామిని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం ఆధ్వర్యంలో కళింగ వైశ్య వన భోజన మహోత్సవం ఆదివారం నిర్వహించారు. కళింగ వైశ్య కుటుంబంలో పేదలకు విద్య, వైద్యం అందించే అంశాల్లో సహాయ పడాలన్నారు. కులం ఐక్యతకు అంతా కట్టుబడి ఉండాలని రాష్ట్ర, జిల్లా కళింగ వైశ్య నాయకులు సూచించారు. భామిని మండలంలో కళింగ వైశ్య ఐక్యత ఈ కార్యక్రమం ద్వారా అర్థమైందని, మారుమూల భామినిలో ఇటువంటిది నిర్వహించినందుకు అభినందించాల్సిన అంశమని అన్నారు. అనంతరం వన భోజనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కళింగ వైశ్య మాజీ అధ్యక్షులు అంధవరపు సూరిబాబు, ఉపాధ్యక్షులు సేశానపురి మధుబాబు, కార్యదర్శి కోరాడ శ్రీను, జిల్లా నాయకులు కోరాడ రమేష్, భామిని మండల కళింగ వైశ్య సంఘం అధ్యక్షులు కోరాడ వెంకటరమణ, పార్వతీపురం మన్యం జిల్లా కళింగ వైశ్య కోశాధికారి, భామిని కో ఆర్డినేటర్ కోరాడ రాజేష్, మండలంలోని కళింగ వైశ్య సభ్యులు పాల్గొన్నారు.



వనభోజన మహోత్సవంలో మాట్లాడుతున్న కళింగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోవిందరాజులు

ప్లాన్ అప్రూవల్ లేకుండానే అపార్ట్‌మెంట్ నిర్మాణం

- 20 అడుగుల రోడ్డు ఆక్రమణ
- మున్సిపల్ అధికారుల దృష్టిలో పెట్టినా పట్టించుకోని వైనం
- కోర్టును ఆశ్రయించిన కాలనీ ప్రభుత్వ ఉద్యోగి

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

పట్టణ నడిబొడ్డునే కాకుండా, శివారు కాలనీల్లోనూ అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. రాజకీయ ఒత్తిళ్ల కారణంగా కొన్నింటిపై కొందరు అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండగా, మరి కొన్నింటి వాటి విషయంలో ముడుపులు స్వీకరించి చర్యలు తీసుకోకుండా వదిలేస్తున్నారనే విమర్శలు పట్టణంలో బాహాటంగా వినిపిస్తున్నాయి. తమతో మాట్లాడుకున్న నిర్మాణదారుల పట్ల ఒకలాగా, ఇతరుల పట్ల మరోలా అధికారులు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు మిన్నంటుతున్నాయి. సామాన్యులు చిన్నపాటి నిర్మాణం చేపడితే ప్రతాపం చూపెడుతున్న మున్సిపల్ అధికారులు, బిల్డర్లు, పెద్దపెద్ద వాణిజ్య భవన నిర్మాణాలు చేపడుతున్న యజమానుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. వీరు అడ్డగోలుగా చేసే నిర్మాణాలకు రెడ్ కార్పెట్ వేస్తూ ముడుపులు తీసుకొని సహకరిస్తున్నారనే బహిరంగ విమర్శలు సామాన్య ప్రజల నుండి వినిపిస్తున్నాయి..

పట్టణ నడిబొడ్డులో ఉన్న సౌందర్య థియేటర్ రోడ్డుకు దక్షిణ భాగంలో ఉన్న సర్వే నెంబరు 392/5లో 20 అడుగుల రోడ్లను మ్యాప్‌లో చూపించి సంబంధిత లేఅవుట్ యజమానులు కొన్ని ఏళ్ల క్రితం అమ్మకాలు చేశారు. ఐతే ఇటీవల ఒక ప్రైవేట్ బిల్డర్ మ్యాప్‌లో చూపించిన రోడ్డు తమ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లో లేదని, అందరికీ అవసరమైన, ఉపయోగపడే 20 అడుగుల రోడ్డును ఆక్రమించి మున్సిపల్ ప్లాన్ అప్రూవల్ అనుమతులు లేకుండా అపార్ట్మెంట్ నిర్మాణ పనులు చేపడుతున్నారు. దీంతో అపార్ట్‌మెంట్ నిర్మాణం పక్కనే ఓ ప్రభుత్వ ఉద్యోగి ఆ బిల్డర్‌పై మున్సిపల్

గతంలో ఉన్న రోడ్డు

రోడ్డును ఆక్రమించి నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్

కమిషనర్‌కు, టౌన్ ప్లానింగ్ అధికారులకు ఈ రోడ్డు ఆక్రమణపై ఫిర్యాదు చేసినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోలేదు. దీంతో కలెక్టర్ గ్రీవెన్స్‌లో పెట్టి, కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చినప్పటికీ మున్సిపల్ అధికారులు ఆ రోడ్డు ఆక్రమణ తొలగించే దిశగా చర్యలు చేపట్టకపోవడం ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణపై వారికి ఎంత చిత్త ఉందో అర్థమవుతుందనే విమర్శలు బహిరంగంగానే వెల్లువెత్తుతున్నాయి.

ఈ విషయంపై టిపిఒ స్థానంలో డిప్యూటేషన్ పై వచ్చిన టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ వెంకటనారాయణకు వివరణ కోరగా, 2014లో అప్పటి టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రభుత్వ ఉద్యోగి స్థలం డాక్యుమెంట్ చూసి రెండు పక్కల రోడ్డు ఉండడంతో ఇంటి నిర్మాణానికి ప్లాన్ ఇచ్చారన్నారు. ఇప్పుడు అపార్ట్మెంట్ నిర్మించిన బిల్డర్ స్థలం కొనుగోలు చేసిన యజమాని నుంచి తమకు రిజిస్ట్రేషన్ అయిన స్థలంలోనే నిర్మాణం చేపడుతున్నానని చెప్పడంతో ఈ విషయం కోర్టు పరిధిలో ఉందని తెలిపారు. దీంతో అపార్ట్మెంట్ నిర్మాణ పనులను నిలిపివేశామన్నారు. తదుపరి కోర్టు ఉత్తర్వులు మేరకు చర్యలు చేపడతామని తెలిపారు.

సెలవుపై వెళ్లిన శానిటరీ ఇన్‌స్పెక్టర్

అస్తవ్యస్తంగా పారిశుధ్య నిర్వహణ

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

కాలువలో పేరుకుపోయిన చెత్త

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గల ప్రజా ఆరోగ్య విభాగంలోని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కె.పకీరురాజు నెలరోజులు ఇఎల్ (ఎర్నడ్ లీవ్) పెట్టారు. దీంతో పట్టణంలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్థంగా ఉంది. కాలువలన్నీ చెత్త, వ్యర్థాలతో నిండిపోయి మురుగునీరు వెళ్లేందుకు అవకాశం లేక తీవ్ర దుర్గంధం వెలజల్లుతూ దోమలకు నిలయంగా మారుతున్నాయి. శానిటరీ ఇన్‌స్పెక్టర్ లేకపోవడంతో ఆయన స్థానంలో హెల్త్ సూపర్వైజర్‌కు ఇన్చార్జి బాధ్యతలు అప్పజెప్పడంతో 15 వార్డు సచివాలయాల శానిటరీ సెక్రటరీలతో పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై పర్యవేక్షణ చేయాల్సి ఉంది. అయితే పూర్తిస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగడంలేదనే విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా కౌన్సిలర్లు తమకు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తూ ఎవరి పనుల్లో వారు ఉండడం గమనార్హం. ఇప్పటికైనా పట్టణ పారిశుధ్య నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గురువుకు సన్మానం

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

మండలంలోని మారుమూల ప్రాంతమైన మంత్రజోలలో 1989-1994 మధ్య మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సేవలందించిన ఉపాధ్యాయుడు మండంగి రమేష్‌ను స్థానిక గిరిజనులు ఆదివారం ఘనంగా సత్కరించారు. 36 ఏళ్ల క్రితం సౌకర్యాల్లేని పరిస్థితుల్లోనూ విద్యా సేవలందించిన రమేష్ మాస్టారు గ్రామంలో విద్యాభివృద్ధికి పునాదులు వేశారని గ్రామ పెద్దలు తెలిపారు. 1992లో 'అక్షర విజయం' కార్యక్రమంలో గ్రామ కోఆర్డినేటర్‌గా పనిచేసిన ఆయన సేవలను నేటికీ మరువలేనివని కొనియాడారు. రమేష్ లాంటి మాస్టర్ నలుగురికి ఆదర్శంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు జీలకర్ర జట్టు, పత్తిక కాంతారావు, అజయ్ కుమార్, రమేష్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

చిట్టెలబ గెడ్డవాగు జలపాతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి - పాచిపెంట

మండలంలోని మూటకూడు పంచాయతీ చిట్టెలబ గిరిజన ప్రాంతంలో గెడ్డవాగు వద్ద గల జలపాత అందాలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేయాలని డివైఎఫ్ఐ నాయకులు డి.పండు, సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఈ జలపాన్ని సందర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ అరకు ప్రాంతంలో ఉన్నట్టుగా ఈ ప్రాంతంలో పర్యాటకులను ఆకట్టుకొనేలా ఈ జలపాతం ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా చాలా అద్భుతంగా ఉందని అన్నారు. దీన్ని జిల్లా అధికారులు పర్యవేక్షించి ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేయాలని కోరారు. ఇటువంటి గొప్ప అందాలను ప్రపంచానికి తెలియజేసేలా ఈ ప్రాంతానికి వెళ్లేందుకు రహదారి సౌకర్యం కల్పించి గొప్ప పర్యాటక కేంద్రంగా తీసిదిద్దాలని కోరారు. ఇప్పటికే చాలామంది సుదూర ప్రాంతాల నుంచి వస్తున్నారని, ఈ అందాలను చూసి ఎంతో అనుభూతి చెందుతున్నారని, కావున జిల్లా అధికారులు పరిశీలన చేసి ఈ ప్రాంతాన్ని మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేయాలని కోరారు.

కాలిఫ్లవర్ రైతులు కుదేల్

- తెగుళ్లు బారిన పంట
- నష్టం మిగిల్చిన తుపాను
- పెట్టుబడులు రాని వైనం
- ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

ప్రజాశక్తి - వీరఘట్టం

వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి కుటుంబ సమేతంగా ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి అందివచ్చే తరుణంలో తుఫాను తీవ్రత వల్ల కాలిఫ్లవర్ పంట కళ్లముందే నాశనం కావడంతో కూరగాయల పండించే రైతులు లబోదిబోమంటున్నారు. కాయగూరలు పంటల సాగు చేయడంలో వీరఘటం ప్రసిద్ధి చెందినప్పటికీ తుఫాన్ల తీవ్రతకు లాభాలు చూడాల్సి ఉన్నప్పటికీ నష్టాలు చూడాల్సిన పరిస్థితి ఈ ఏడాది రైతులను కంట కంటతడి పెట్టింది. వీరఘట్టంతో పాటు కొట్టుగుమ్మడ, చిదిమి, బూరుగ, ఎస్ గోపాలపురం తదితర గ్రామాల్లో సుమారు 200 ఎకరాలు కాలీఫ్లవర్, 50 ఎకరాల్లో క్యాబేజీ, 70 ఎకరాల్లో మొక్కజొన్న, 25 ఎకరాల్లో బర్బట్టాలు, 30 ఎకరాల్లో టమాటా తుఫాను తీవ్రత వల్ల నీరు నిల్వ ఉండిపోవడంతో లోపల భాగం ఏళ్లు కుళ్లి పోవడం వల్ల పంటల నాశనమైనట్లు సికబడి శ్రీను, కర్రి గణపతి, చంద్రశేఖర్, నాగభూషణం, చిన్నప్పన్న, రాఘవ, కోట మురళి, చంద్రమౌళి, కర్రి ప్రభాకర్, అప్పారావు, జామి రాజు, బొద్దాన దాలయ్య తదితర కూరగాయల రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతు బజార్ ఏర్పాటు చేయాలి

పండిన పంటకు గిట్టుబాటు ధర లభించేందుకు వీలుగా వీరఘట్టంలో రైతు బజార్ ఏర్పాటు చేయాలి. అంతేకాకుండా కోల్డ్ స్టోరేజ్ కూడా నిర్మించేందుకు అధికారులు చొరవ చూపాలి.

కర్రి రాఘవ, కూరగాయల రైతు, వీరఘట్టం.

పెట్టుబడులు రాని పరిస్థితి

ఎకరా విస్తీర్ణంలో కాలీఫ్లవర్ పంట సాగు చేసేందుకు రూ.10 వేలు విత్తనాలకు కొనుగోలవుతుంది. పిచికారీ, ఎరువులు, లేబరు తదితర వాటికి రూ.25వేలు మొత్తంగా పంట చేతికి వచ్చేసరికి రూ.35వేలు నుంచి, రూ.40వేల వరకు ఖర్చవుతున్నట్లు కూరగాయల రైతులు వాపోతున్నారు. ఈ ఏడాది పంట దిగుబడి బాగున్నప్పటికీ తుఫాను తీవ్రత వల్ల పంట నాశనం కావడంతో పెట్టుబడులు కూడా రాని పరిస్థితి అయిందని కాలీఫ్లవర్ రైతులు ఆరోపిస్తున్నారు.

రైతు బజార్ లేక అవస్థలు

వీరఘట్టంలో రైతు బజారు సదుపాయం లేక పంటకు గిట్టుబాటు ధర లభించక పండిన పంట భువనేశ్వర్, బరంపూర్, శ్రీకాకుళం, ఇచ్ఛాపురం, వైజాగ్ తదితర పట్టణాలకు తరలించి పంటను విక్రయాలు జరుపుతున్నట్లు రైతులు వాపోతున్నారు. గతేడాది 10 కేజీల కాలీఫ్లవర్ పువ్వు రూ.250కు ధర పలికిందని, ఈ ఏడాది కేవలం రూ.వందకు మాత్రమే విక్రయాలు జరపాల్సి వస్తుందని వాపోతున్నారు. కాలిఫ్లవర్ పువ్వు పాలిథిన్ కవర్లో ఉండడం వల్ల తుఫాన్ తీవ్రతకు నల్లమచ్చలు ఏర్పడడంతో కొనుగోలుదారులు కూడా ఆసక్తి చూపడం లేదన్నారు. పట్టుకెళ్లిన పువ్వు తిరిగి ఇంటికి తేలేక మార్గమధ్యలో పడి వేసి రావాల్సి వస్తుందని, కనీసం రవాణా ఛార్జీలు కూడా రాని పరిస్థితి ఏర్పడుతుందని కూరగాయల రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వచ్చారు...వెళ్లారు..



దెబ్బతిన్న కాలీఫ్లవర్ పంట

తుఫాను తీవ్రత వల్ల పంటలకు నష్టం వాటిల్లిన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, ఉద్యానవన శాఖ అధికారులు వచ్చి నష్టపోయిన పంటలను పరిశీలించి వెళ్లారు. పంట నష్టాలను అంచనా వేసి నివేదికలు ఇవ్వాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. పరిహారం కోసం కూరగాయల రైతులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు.

శ్రమ మిగిలింది

వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి కాలీఫ్లవర్ పంట సాగు చేసినప్పటికీ పంట దిగుబడి బాగున్న సమయంలో తుఫాను తీవ్రత వల్ల పంట నాశనమైంది. దీంతో మాకు శ్రమే మిగిలింది.

కర్రి నాగభూషణం, కూరగాయల రైతు, వీరఘట్టం.

ఆర్థికసాయాన్ని అందజేస్తున్న సిరిసహస్ర

పేలుళ్ల బాధితుడికి జెడ్‌పి చైర్మన్ కుమార్తె ఆర్థికసాయం

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద గతనెల 20న కార్గో సెంటర్లో జరిగిన మందు గుండు సామాన్ల పేలుళ్లలో తీవ్రంగా గాయపడిన రెడ్డి రమేష్ పట్టణంలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో, సమాచారం తెలుసుకున్న ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కుమార్తె సిరి సహస్ర ఆదివారం రూ.50వేలు ఆర్థిక సహాయం అందజేశారు. బాధితులు కుటుంబానికి భరోసా కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఆమెతో పాటు, నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ మావుడి శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ కొండపల్లి రుక్మిణి, వైసిపి పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, వైసీపీ బీసీ సెల్ అధ్యక్షులు గొర్లి మాధవ కౌన్సిలర్లు ఎడ్ల త్రినాథ, సంగం రెడ్డి లక్ష్మీపార్వతి, సువ్వాడ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

పలువురికి బడ్డుకొండ పరామర్శ

ప్రజాశక్తి- డెంకాడ

మండలంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను నెల్లిమర్ల మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆదివారం పరామర్శించారు. డి.తాళవలస మాజీ సర్పంచ్ అట్టాడ ముసలినాయుడు మాతృమూర్తి నారాయణమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. గుండాలపేట వైసిపి నాయకుడు బుగత రమణ అన్నయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని కూడా బడ్డుకొండ పరామర్శించి చనిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వైసిపి మండల అధ్యక్షులు పిన్నింటి తమ్మినాయుడు, ఎంపిటిసి జగన్నాథం, నాయకులు రేగాన శ్రీనివాసరావు, కారుమజ్జి త్రినాధరావు, సారికి గౌరీ సంతోష, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బాడాంలో పంట కోత ప్రయోగం

ప్రజాశక్తి- మెరకముడిదాం

మండలంలో బాడాం గ్రామంలో యూనిట్ ఇంచార్జ్ కళావతి ఆధ్వర్యంలో ఆదివారం పంట కోత ప్రయోగాలు చేపట్టారు. గ్రామ రైతులు విజినిగిరి వెంకటేష్, బలగ నరసింహమూర్తి పంట పొలాల్లో సిసిఇ 5 ఇంటు 5 విస్తీర్ణంలో పంట కోత ప్రయోగం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌విఎస్ సుబ్బలక్ష్మి, సంతోషి, పరమేష్, రమేష్, సాయిరాజు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే కొప్పలవెలమలకు ప్రాధాన్యం

ప్రజాశక్తి- బాడంగి

కూటమి ప్రభుత్వంతోనే కొప్పల వెలమలకు ప్రాధాన్యం ఉంటుందని, రాష్ట్రంలో తొలి నుంచి కొప్పుల వెలమలకు గుర్తింపు, ప్రాధాన్యత ఇచ్చిందే టిడిపి అని రాష్ట్ర కొప్పులవెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు అన్నారు. విజయవాడ బీసీ భవన్‌లో మంగళవారం మంత్రి ఎస్.సవిత ఆధ్వర్యంలో ఆదరణ-3 అమలుపై కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఆదరణ-3 అమలుకు రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కొప్పల వెలమ విద్యార్థులకు విదేశీ విద్య పథకం అమలు చేయాలని, బీసీ కార్పొరేషన్ రుణాల్లో కొప్పల వెలమలకు సింహ భాగం కేటాయించాలని, ప్రతి జిల్లా కేంద్రంలో కొప్పల వెలమల సామాజిక భవనానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఆదరణ-3 పథకం అమలులో కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లను భాగస్వామ్యం చేయాలని కోరారు. పై విషయాలన్నింటికి మంత్రి సవిత సానుకూలంగా స్పందించి అమలు చేస్తామని హామీ ఇచ్చారని అప్పలనాయుడు తెలిపారు.

పారిశుధ్య ప్రక్షాళనకు అధిక ప్రాధాన్యత

విజయనగరం టౌన్ : నగరంలో పారిశుధ్య ప్రక్షాళనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. నగరంలో పారిశుధ్య పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. ప్రజలు కూడా నిర్దేశించిన పారిశుధ్య విధానాలను పాటించి నగరం సుందరంగా ఉండే విధంగా చూడాలని కోరారు. పారిశుధ్య సిబ్బంది తమ ప్రాంతానికి వచ్చినప్పుడు తడి చెత్త, పొడి చెత్తను వర్గీకరించి రెండు బుట్టలలో అందించాలని చెప్పారు. మిగిలిన చెత్తను తమ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన డస్ట్ బిన్‌లో మాత్రమే పారబోయాలన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.

వైసిపి సంతకాల సేకరణ

ప్రజాశక్తి- డెంకాడ

మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మండలంలోని గొలగాం, అక్కివరం గ్రామాల్లో వైసిపి మండల అధ్యక్షుడు పిన్నింటి తమ్మి నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి మెడికల్ కాలేజీలను టిడిపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తుందని వివరిస్తూ ప్రజల మద్దతు కోరుతూ సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రేగాన శ్రీనివాసరావు, గొలగాం సర్పంచ్ బూర్లె అప్పలనాయుడు, బాల సత్యానారాయణ, కంది త్రిమూర్తులు, పతివాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లి: మెడికల్ కాలేజీలు ప్రైవేట్‌పరం చేసి ప్రైవేట్ వాళ్లకి కట్టబెట్టాలని తద్వారా సొమ్ము చేసుకోవాలని, కూటమినాయకులు చూస్తున్నారని వైసిపి జిల్లా జనరల్ సెక్రటరీ ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, వైసిపి మండల అధ్యక్షులు మీసాల వరహాల నాయుడులు అన్నారు. మండలంలోని పేరిపి, కరకాం పంచాయతీలలో స్థానిక నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి మహిళలు, పెద్దలు, యువత తో మాట్లాడుతూ మెడికల్ కాలేజ్‌లను ప్రైవేటుపరం చేస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోరాడ పృథ్విరాజ్, జమ్ము సావిత్రి, ఎంపిటిసి కరణం చిన్నంనాయుడు, గంగుబిల్లి తౌడూ, జమ్ము సునీల్, అప్పారావు, ఇజ్జిపురపు అప్పలనాయుడు, మురళీ, రాజారావు, అప్పన్న, పతివాడ శ్రీను, పిసిని శ్రీను, మీసాల చంద్ర, మీసాల రమణ పాల్గొన్నారు.

ఆలయానికి వితరణ

ప్రజాశక్తి- భోగాపురం

మండలంలోని ముంజేరు గ్రామంలో వెలసిన సూర్యనారాయణ స్వామిని ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు, మాజీ ఎఎంసీ చైర్మన్ దంతులూరి సూర్యనారా యణరాజుతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సూర్యనా రాయణ రాజు ఆలయ నిర్మాణానికి రూ.50వేలు, కొంగవానిపాలెం గ్రామంలో నిర్మిస్తున్న రామాలయానికి రూ.10 వేలు విరాళంగా అందించారు. ఈ కార్యక్ర మంలో ముంజేరు ఎంపిటిసి పిడుగు వెంకటసత్యం, పాల్గొన్నారు.

11న గింజేరులో పశువైద్య శిబిరం

ప్రజాశక్తి- గంట్యాడ

మండలంలోని గింజేరు గ్రామంలో ఈ నెల 11న ఉచిత పసు గర్భకోస వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహిస్తామని ప్రాంతీయ పశువైద్య సంచాలకులు రెడ్డి కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లైవ్‌స్టార్ డెవలప్మెంట్ ఏజెన్సీ విజయనగరం ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. ఎదకు రాణి పశువులకు, గర్భకోసవ్యాధులకు సంబంధించి చికిత్సలు అందిస్తామన్నారు. ఆ ప్రాంత గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి

పార్వతీపురంటౌన్: మండల పరిధిలో పట్టణానికి సమీపంలో ఉన్న పెట్రోలు బంకు దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆదివారం ఒక వ్యక్తి మృతి చెందారు. రూరల్ ఎస్ఐ సంతోషి అందించిన వివరాల ప్రకారం సీతానగరం నిడగల్లు గ్రామానికి చెందిన ద్విచక్ర వాహన దారుడు బి.కృష్ణబాబు బైక్ తో నర్సిపురం గ్రామానికి చెందిన మర్రి దుర్గయ్య(65)ను వెనుక ఢీ కొట్టడంతో ఆయన మృతి చెందారు. జిల్లా కేంద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారని తెలిపారు.

12 మంది అరెస్ట్

ప్రజాశక్తి - కురుపాం

మండలంలోని సింగుపురం గ్రామ పరిసర ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న 12మందిని పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా రూ.68,920 నగదును సీజ్ చేశారు. ఎల్విన్‌పేట సిఐ బి.హరి ఆధ్వర్యంలో కురుపాం, గుమ్మలక్ష్మీపురం ఎస్సైలు పి.నారాయణరావు, బి.శివప్రసాద్ బృందాలుగా కలిసి ఆదివారం దాడులు నిర్వహించాయి. ఆ సమయంలో అక్కడ పేకాటలో నిమగ్నమైన 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిపై కేసులు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

మహారాజశ్రీ సాలూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టువారి దివ్య సముఖమునకు

EP 55/2018 in OS 19/2017

Between :

జమితిరెడ్డి సింహాచలం ...పిటిషనరు/డిక్రీ హోల్డరు

And :

పెంట ఉపేంద్ర రావు

....రెస్పాండెంటు/జడ్జిమెంట్ డెటార్

To

Respondent/Judgement Debtor:

పెంట ఉపేంద్రరావు, S/o లేటు రామమూర్తి నాయుడు, 50 సంవత్సరములు, కవిరిపల్లి గ్రామం, మక్కువ మండలం, పార్వతీపురం మన్యం జిల్లా.

పై నెంబరు పిటిషనులోని దావా డిక్రీ సొమ్ము, వడ్డీతో కలుపుతూ రాగల సొమ్మును DHR రాబట్టుకొనుటకు మీ తాలుకా పిటిషను షెడ్యూలు దాఖలా ఆస్థిని బహిరంగముగా వేలం వేయించి తద్వారా వచ్చిన సొమ్మును జమ చేసుకొనుటకు పై పిటిషను DHR దాఖలు చేయగా శ్రీ కోర్టువారు మీకు నోటీసు జారీ చేయింపించగా, మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ మీరు ఉద్దేశ్యపూర్వకముగా అందుకొనకుండా తప్పించుకుంటున్నారు.

అందువలన శ్రీ కోర్టువారు తే 17-9-2025ది జారీ చేసిన ఆర్డరు ప్రకారం మీకు యిందు మూలకముగా తెలియజేయునది ఏమనగా **తే 10-12-2025దిన** పై పిటిషన్‌లో మీరు స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ వాదన తెలియపరచివలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మాణం జరుగునని యిందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(మహారాజశ్రీ సాలూరు జూనియర్ సివిల్ జడ్జికోర్టు వారి ఆర్డరు ప్రకారం)

సత్యవరపు శ్రీనివాసరావు
ఎడ్వకేట్, సాలూరు,
పార్వతీపురం మన్యం జిల్లా

సాలూరు
తేది:10-11-2025